# శరీరాన్ని నడిపించే ఇంజిన్ 'హృదయం'

- ది కార్డియాలజీ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు డాక్టర్ అమన్ సాల్వాన్
- ఇందిరా పార్క్‌లో వరల్డ్ హార్ట్ డే వాక్
- ఈ వాక్ కు వెయ్యి మంది హాజరు

**హైదరాబాద్, సెప్టెంబర్30(కెరటం ప్రతినిధి)**

శరీరాన్ని నడిపించే ఇంజిన్ 'హృదయం' అని ది కార్డియాలజీ సొసైటీ ఆఫ్ ఇండియా తెలంగాణ చాప్టర్ అధ్యక్షుడు డాక్టర్ అమన్ సాల్వాన్ తెలిపారు. ది కార్డియాలజీ సొసైటీ ఆఫ్ ఇండియా (సీఎస్ఐ) తెలంగాణ రాష్ట్ర చాప్టర్ ఆధ్వర్యంలో వరల్డ్ హార్ట్ డేను పురస్కరించుకొని ఇందిరా పార్క్‌లో ఆదివారం వరల్డ్ హార్ట్ డే వాక్ నిర్వహించారు. ఈ వాక్ ను ది కార్డియాలజీ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు డాక్టర్ అమన్ సాల్వాన్, గౌరవ కార్యదర్శి డాక్టర్ కృష్ణ మోహన్ లాలుకోట జెండా ఊపి ప్రారంభించారు. ఈ వాక్ లో కార్డియాలజిస్టులు, వెయ్యి మందికి పైగా ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది రక్తాన్ని పంప్ చేస్తుందన్నారు. కణజాలం, అవయవాలకు ఆక్సిజన్, పోషకాలను అందిస్తుందన్నారు. ఆరోగ్యకరమైన గుండె లేకుండా శరీరం సరైన రీతిలో పని చేయదన్నారు.హృదయ సంబంధ వ్యాధులు గుండె, రక్త నాళాలను ప్రభావితం చేసే అనేక రకాల పరిస్థితులు కలిగి ఉంటాయన్నారు. ఇది హృదయ కండరానికి రక్తాన్ని సరఫరా చేసే కొరోనరీ ధమనులలో ఫలకం ఏర్పడటం వల్ల సంభవించే కరోనరీ ఆర్టరీ వ్యాధి (సీఏడీ)గా వర్గీకరించబడిందని తెలిపారు. ఇది గుండె నొప్పి, గుండెపోటు, గుండె వైఫల్యానికి దారితీస్తుందని చెప్పారు. గుండె భాగానికి రక్తం సరఫరాలో అంతరాయం కలిగినా, తగ్గిపోయినా గుండెపోటు వస్తుందన్నారు. గుండె కణజాలం ఆక్సిజన్, పోషకాలను పొందకుండా నిరోధించడం, శరీర అవసరాలను తీర్చడానికి తగినంత రక్తాన్ని పంప్ చేయలేని



పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. ఇది గుండెపోటు, అధిక రక్తపోటు, గుండె కండరాలతో సహా వివిధ పరిస్థితుల వల్ల సంభవించవచ్చని చెప్పారు. క్యాన్సర్, హెచ్ఐవీ, మలేరియాతో ప్రతి సంవత్సరం అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పారు. ప్రపంచంలో ఈ మరణాలకు హృదయ సంబంధ వ్యాధులు ప్రధాన కారణమన్నారు. ఇది అవగాహన, నివారణ చర్యల ఆవశ్యకతను తెలియజేస్తుందన్నారు. గుండె ఆరోగ్యం ప్రాముఖ్యతపై అవగాహన కోసం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 29న ఈ ఈవెంట్ నిర్వహిస్తున్నామని చెప్పారు. హృదయం పోషిస్తున్న కీలక పాత్రను గుర్తు చేయడానికి ఈ రోజును వరల్డ్ హార్ట్ ఫెడరేషన్ ఏర్పాటు చేసిందన్నారు. ఈ సందర్భంగా మేజర్ జనరల్ ఆర్ఎస్ యాదవ్ (రిటైర్డ్) మాట్లాడుతూ మా వృత్తిలో క్రమశిక్షణ ఉంటుందన్నారు. గుండె జబ్బులకు దారి తీసే సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. సమతుల్య ఆహారం, వ్యాయామంతో అధిగమించవచ్చన్నారు. స్నేహ భావం ఒత్తిడిని తగ్గిస్తుందని చెప్పారు. గుండె జబ్బులను నిరోధించడానికి ఏం చేయాలో తెలుసని, కానీ అమలు చేయడంలో అలక్ష్యం చేస్తున్నారని తెలిపారు. గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవడం చాలా ముఖ్యమన్నారు. అలవాట్లను ఆరోగ్యకరంగా మార్చుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా కార్డియాలజీ సొసైటీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పీసీ రాథ్ మాట్లాడుతూ ప్రపంచ హృదయ దినోత్సవం ఉద్దేశం ఏమిటంటే.. ఆరోగ్యకరమైన జీవనశైలి, ఆహారం, వ్యాయామంపై అవగాహన కల్పించడం లక్ష్యమన్నారు. ధూమపానం, మద్యపానం విడనాడాలన్నారు. ఈ సంవత్సరం థీమ్ 'యూజ్ హార్ట్ ఫర్ యాక్షన్' అన్నారు. గుండె జబ్బుల ప్రారంభ లక్షణాలను గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం ఆరోగ్య పరీక్షలను ప్రోత్సహించాలని కోరారు.






## ఎంఎస్ ధోని సిగ్నేచర్ కలెక్షన్‌ను ప్రవేశపెట్టిన

# మెన్ ఆఫ్ ప్లాటినం

**హైదరాబాద్, సెప్టెంబర్30(కెరటం ప్రతినిధి)**

ప్లాటినం గిల్డ్ ఇంటర్నేషనల్ ఇండియా మెన్ ఆఫ్ ప్లాటినం ఎంఎస్ ధోని సిగ్నేచర్ కలెక్షన్‌ను ఆవిష్కరించింది. ఇది క్రికెట్ లెజెండ్ ఎంఎస్ ధోని స్ఫూర్తిదాయకమైన విలువలను చిరస్థాయిగా నిలిపింది. ఈ ప్రత్యేకమైన కలెక్షన్ ధోని నిష్కళంకమైన శైలి, అద్భుతమైన ప్రయాణాన్ని మాత్రమే కాకుండా అతని అసమానమైన పాత్ర, గొప్పతనాన్ని ప్రతిబింబించే డిజైన్‌లను కలిగి ఉంది.

అరుదైన ప్లాటి నంలో పోత పోయబడి, ధోనీకి ఉన్నటువంటి లొంగిపోని స్ఫూర్తితో నింపబడి, ఈ కలెక్షన్ లోని ప్రతి భాగం కూడా ఎంఎస్ ధోని చెరిగిపోని వారసత్వానికి నివాళిగా ఉపయోగప డుతుంది. దృఢ సంకల్పం, ఆత్మవిశ్వాసం, ధైర్యం, వినయం, సంయమనం ఇవన్నీ ధోనిని సూచిస్తాయి. ప్రతి ఆభరణం కూడా అతను కలిగి ఉన్న ఈ లక్షణాల కథను చెబుతుంది. నిజమైన 'మ్యాన్ ఆఫ్ ప్లాటినం' మరియు ఈ తరహాలో మొదటిదైన లిమిటెడ్ ప్లాటినం జ్యుయలరీ కలెక్షన్ కు తగిన ప్రేరణ ఇది. ఈ కలెక్షన్ ను కొనేవారిలో అదే గొప్పతనాన్ని ప్రేరేపించాలని ఇది ఆకాంక్షిస్తుంది.

నక్షత్రాల నుండి పుట్టిన ప్లాటినం





ప్రపంచవ్యాప్తంగా ఎంపిక చేయబడిన ప్రదేశాలలో మాత్రమే కనిపిస్తుంది. ఇది నిజంగా అరుదైన దానికి, విలువైనదానికి చిహ్నం. కొత్తగా ప్రారంభించబడిన ఈ కలెక్షన్ లోని ప్రతి ఆభరణం, భారతదేశ క్రీడా వారసత్వం యొక్క విలువైన భాగం లెజెండ్ ఎంఎస్ ధోని సంతకాన్ని కలిగి ఉంటుంది – అది ప్లాటినంలో చెక్కబడింది. 95% ప్లాటినంతో రూపొందించబడిన ఈ కలెక్షన్ మెన్ ఆఫ్ ప్లాటినం నుండి మినిమలిజంతో కూడిన క్లీన్, బోల్డ్ లైన్‌లతో రూపొందించబడింది.

ఈ అనుబంధం గురించి ఎంఎస్ ధోని మాట్లాడుతూ, "ఈ ప్రత్యేక కలెక్షన్ లో మెన్ ఆఫ్ ప్లాటినంతో కలిసి పని చేయడం ఎంతో గౌరవంగా ఉంది. ప్లాటినం, దాని శక్తి, అరుదైన, శాశ్వతమైన లక్షణాలతో, ఎల్లప్పుడూ నాకు ప్రత్యేకంగా నిలుస్తుంది. నా సంతకంతో ఉండే ఈ కలెక్షన్ వ్యక్తిగత ప్రాముఖ్యతను కలిగి ఉంది. ఇది నేనెవరో తెలియజేసే విలువలు – కఠినత, ప్రశాంతత, ఆత్మవిశ్వాసం లను ప్రతిబింబిస్తుంది. నాకు, ఇవి ఆభరణాలు మాత్రమే కాదు, వాటి కంటే ఎక్కువబీ నేను నేర్చుకున్న పాఠాలు, నేను నడిచిన మార్గానికి అవి ప్రశంసలు" అని అన్నారు.



## జాన్ లాక్ ఇనిస్టిట్యూట్ గ్లోబల్ ఎస్సే ప్రైజ్‌లో..

# శాంటా మారియా విద్యార్థుల అద్భుత ప్రతిభ

**హైదరాబాద్, సెప్టెంబర్30(కెరటం ప్రతినిధి)**

శాంక్టా మారియా విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. జాన్ లాక్ ఇనిస్టిట్యూట్ గ్లోబల్ ఎస్సే ప్రైజ్‌లో రాణించారు. ప్రతిష్టాత్మక ఈ ఎస్సే ప్రైజ్లో నిషి, ఆన్య, రౌనక్ అనే ముగ్గురు విద్యార్థులు తమ ప్రతిభ చూపించారు. జాన్ లాక్ ఇనిస్టిట్యూట్ గ్లోబల్ ఎస్సే ప్రైజ్ అనేది విద్యార్థులను స్వతంత్ర ఆలోచన, విమర్శనాత్మక విశ్లేషణ, తార్కిక ఆలోచనలతో ముందుకు నడిపించడానికి ఉద్దేశించిన పోటీ. ఇది తత్వశాస్త్రం, రాజకీయం, ఆర్థిక శాస్త్రం, చరిత్ర, మానసిక శాస్త్రం, ధర్మశాస్త్రం, న్యాయశాస్త్రం వంటి అనేక విషయాలలో విద్యార్థులను రాయడానికి ఆహ్వానిస్తుంది. ఎస్సేలను ఆక్స్‌ఫర్డ్, ప్రిన్స్టన్ వంటి విశ్వవిద్యాలయాల సీనియర్ అకడమిక్‌లు పరిశీలిస్తారు. ప్రతి విభాగంలో విజేతలను ఎంపిక చేయడం జరుగుతుంది. ఉత్తమ ఎస్సేకు గ్రాండ్ ప్రైజ్ అందజేయనున్నారు. 15 ఏళ్లలోపు విద్యార్థులకు జూనియర్ కేటగిరీలో ప్రైజ్ కూడా ఇవ్వనున్నారు. శాంక్టా మారియా తరపున నిషి జూనియర్ కేటగిరీలో ప్రతిభ చూపారు. ఆమె తన విషయంపై ఆలోచనలను స్పష్టంగానూ పరిశోధనాత్మకంగానూ వ్యక్తీకరించింది. ఆన్య, రౌనక్ ఇద్దరూ రాజకీయం విభాగంలో తమ విశ్లేషణా నైపుణ్యాలను, రాజకీయ ఆలోచనపై తమ ఆసక్తిని ప్రదర్శించి మెరిట్ పురస్కారాలు పొందారు. లండన్‌లోని గ్రోస్వెనర్ హౌస్ హోటల్‌లో జరిగిన ఈ అవార్డుల వేడుకలో దాదాపు రెండు వేల మంది హాజరయ్యారు. ఫైనలిస్టులు, వాళ్ల కుటుంబాలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో యూకే మాజీ ప్రధాన మంత్రి లిజ్ ట్రస్ మాట్లాడారు. విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా శాంక్టా మారియా ప్రిన్సిపాల్ హేమా సంజయ్ మాట్లాడుతూ నిషి, ఆన్య, రౌనక్ అందించిన ఈ అసాధారణ విజయం పట్ల ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈ విజయం వారి కృషి, ఆసక్తి, విమర్శనాత్మక ఆలోచనా శక్తికి నిదర్శనమన్నారు. విద్యార్థులలో ఈ లక్షణాలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఇది వారిలో మరింత ప్రేరణ కలిగిస్తుందని ఆశిస్తున్నామన్నారు. విజేతల ఎస్సేలను ఈ సంవత్సరం చివరలో ప్రచురించనున్నారని తెలిపారు. తద్వారా వారి ఆలోచనలను విశ్వవ్యాప్తం చేయనున్నారన్నారు.